## ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థ

జిల్లా ప్రజా రవాణా అధికారి వారి కార్యాలయము,

నెం .ఇ3/122(03)/2025-డిపిటిఓ(పల్నాడు) పల్నాడు /నరసరావుపేట : తేది.19.04.2025

### టెండరు ప్రకటన

**విషయము:** ఏ.పి.యస్.ఆర్.టి.సి. పల్నాడు జిల్లా బస్ సీట్ల "కెమికల్ వాష్" పనుల నిమిత్తము, ఆసక్తి కలిగిన మరియు అనుభవజ్ఞుల నుండి సీల్డు టెండర్లు కోరుట – గురించి.

**1. పని వివరములు:**

1) సీట్లు డస్టింగ్ చేయుట .
2) సీట్ల పై దుమ్మును వాక్యూమ్ క్లీనర్ ద్వారా శుభ్రము చేయుట.
3) సీట్ల బ్యాక్ సైడు ప్యాడింగ్,రూఫ్ సీలింగ్ మరియు క్యాబిన్ సైడు కెమికల్ ఫోమ్ అప్లై చేయుట.
4) వాక్యూమ్ క్లీనర్ ద్వారా మరల సీట్లను శుభ్రము చేయుట.
5) సీట్లపై ఉన్న మరకలను తొలగించుట.
6) సీట్లు బ్యాక్ మరియు సైడు ఎ.బి.యస్.కవర్లు క్లీనింగ్ చేయుట.
7) విండో గ్లాసులు ఇంటీరియర్ క్లీనింగ్.
8) విండో స్క్రీన్ గ్లాస్ లోపల బయట కెమికల్ ద్వారా క్లీనింగ్ చేయుట.
9) క్యాబిన్ ఏరియా, పార్సెల్ రాక్స్, 5 సీట్లు బ్యాక్ సైడు డోర్లు మరియు డోర్లు గ్లాసులు శుభ్రము చేయుట.
10) సీట్లపై తడిలేకుండా చేయుట.
11) ఫ్రెష్నర్ ను స్ప్రే చేయుట (సెలూన్ మరియు క్యాబిన్ నందు)

**2. బయానా మొత్తం: రూ 20,000/-**

**3. పని చేయవలసిన డిపోలు:**

| No. | DEPOT | TYPE WISE NO. OF VEHICLES AT DEPOTS | | | |
|---|---|---|---|---|---|
| | | All A/C BUSES | SUPER LUXURY | ULTRA DELUXE | TOTAL VEHICLES |
| 1 | NRT | --- | 12 | 15 | 27 |
| 2 | VNK | 02 | 11 | 11 | 24 |
| 3 | SAP | --- | 1 | 2 | 3 |
| 4 | CPT | 02 | 11 | --- | 13 |
| 5 | MCL | --- | 16 | 1 | 17 |
| | **TOTAL** | **04** | **51** | **29** | **84** |

(PTO)

1. ఇంద్ర/సూపర్ లగ్జరీ/ అల్ట్రా డీలక్స్ బస్సులను నెలలకు ఒకసారి పైన పేర్కొన్న "పని వివరముల" లోని పనులను కెమికల్ క్లీనింగ్ చేయవలెను. టెండరుదారులు కెమికల్ వాష్ చేయుటకు బస్సుల రకమున బట్టి విడివిడిగా రేటు కోట్ చేయవలెను.
2. పూర్తి వివరములతో కూడిన టెండరు ఫారములను ప్రజా రవాణా అధికారి, పల్నాడు వారి కార్యాలయము నందు **తేది. 23/04/2025 నుండి 06/05/2025 వరకు** అన్ని కార్యాలయ పని దినములలో ఉదయం 10.30 నుండి సాయంత్రం 5.00 గంటల వరకు రూ 885/- చెల్లించి పొందవచ్చును.
3. ఆసక్తి గల టెండరుదారులు ఒక్కో బస్సుకు ఒక నెలకు ఎంత పైకము కావలసి ఉంటుందో తెలుపుతూ తమ టెండరు ఫారము సీల్డు కవరు లో ఉంచి **తేది. 07/05/2025 మధ్యాహ్నం 2.00 గంటలలోపు** జిల్లా ప్రజా రవాణా అధికారి, పల్నాడు, నరసరావుపేట వారి కార్యాలయము నందు ఉంచబడు టెండరు బాక్స్ లో వేయవలెను. సీల్డు టెండర్లు **ఆదేరోజు సాయంత్రం 3.00 గంటలకు** టెండరు దారుల సమక్షం లో తెరువబడును.
4. టెండరుదారులు నిర్ణీత ధరావత్తు సొమ్మును డిమాండ్ డ్రాఫ్టు రూపేణా"**అకౌంట్స్ ఆఫీసరు, ఏ.పి.పి.టి.డి., పల్నాడు**" పేరున తీసి టెండరు ఫారముతో జతచేయాలి. అట్లు ధరావత్తు సొమ్ము చెల్లించని టెండరు ఫారములు తిరస్కరించబడును.
5. డిపోలలో బస్సుల సంఖ్య తగ్గవచ్చును, పెరగవచ్చును, కాంట్రాక్టరు పని తీరును బట్టి కాంట్రాక్టు కాల పరిమితి మరియొక సంవత్సరము పొడిగించబడును.
6. టెండర్లు వేసిన వారితో టెండరు కమిటీ వారు సంప్రదించి నిర్ణయం తీసుకుంటారు. టెండరు కమిటివారు తీసుకున్న నిర్ణయమే తుది నిర్ణయము.
7. నిర్ణయించిన పనులకు సంబంధించిన విధులు, నిబంధనలు టెండరు ఫారంతో పాటు ఇవ్వబడును.
8. ఏ విధమైన సంజాయిషీ, ఇవ్వవలసిన అవసరం లేకుండానే టెండరు రద్దు చేయుటకు గాని, మార్పు చేయుటకు గాని కార్పొరేషన్ అధికారము కలిగియున్నది.
9. మరింత సమాచారము, వివరణ కావలిసిన వారు ప్రజా రవాణా అధికారి, పల్నాడు వారి కార్యాలయము నందు సంప్రదించవలెను.

M. Mall[signature]
**జిల్లా ప్రజారవాణా అధికారి**
పల్నాడు/ నరసరావుపేట

దీని నకలు ఈ క్రింది వారికి తగు సమాచారము నిమిత్తము పంపడమైనది.

1. పల్నాడు జిల్లా లోని అన్ని డిపో మేనేజర్లకు
2. అకౌంట్స్ ఆఫీసర్, పల్నాడు జిల్లా, నరసరావుపేట వారికి
3. డిప్యూటీ సి. ఎమ్. ఈ./ జోన్ -3, గుంటూరు వారికి మరియు
4. డిప్యూటీ చీఫ్ ట్రాఫిక్ మేనేజర్ (ఓ & సి), నెల్లూరు వారికి